www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
బుధవారం
25 జూన్ 2025

## విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



# 'బనకచర్ల'పై అసెంబ్లీలో చర్చిద్దాం

- మాజీ సీఎం కేసీఆర్ కు.. సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- రైతు భరోసా విజయోత్సవ సభలో ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఏపీ ప్రాజెక్టుపై చర్చ కోసం కేసీఆర్ స్పీకర్ కు లేఖ రాయాలి
- గోదావరిలోకి 3 వేల టీఎంసీలు వెళ్తున్నాయని చెప్పింది మీరు కాదా?
- చంద్రబాబుతో కలిసి ఉండే వాడినే అయితే అప్పుడే వెళ్లే వాడిని
- కాళేశ్వరం కూలేశ్వరమై రూ.లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి



**కలంజ్యోతి, హైదరాబాద్ :**

ఏపీ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తోన్న గోదావరి-బనకచర్ల (జీబీ) లింక్ ప్రాజెక్ట్ పై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏపీ నిర్మిస్తోన్న ఆ ప్రాజెక్టు నిర్మాణానికి మీరు వ్యతిరేకం అయితే ఆ విషయంలో మీకు చిత్తశుద్ధి ఉంటే బనకచర్లపై శాసనసభలో చర్చకు ముందుకు రావాలన్నారు. ఆ విషయంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు లేఖ రాయాలని డిమాండ్ చేశారు. మీరు చెప్పిన తేదిన అసెంబ్లీ పెట్టించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబు తీసుకుంటారని వ్యాఖ్యానించారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసింది మీరా..? నేనా..? అనేది ఆ చర్చలో తేల్చుకుందాం అని సవాల్ చేశారు. గోదావరి నీటి పై ఒకరోజు, కృష్ణా నీటిపై ఒకరోజు అసెంబ్లీలో చర్చిద్దామన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పింది ఎవరో ఆధారాలు సహా చెబుతానని వెల్లడించారు. తెలంగాణకు సీఎంగా ఉండీ.. రాష్ట్రానికి మరణ శాసనం రాసిన చరిత్ర కేసీఆర్ ది అన్నారు. కేసీఆర్ హయాంలో ఏపీ ముచుమర్రి ప్రాజెక్టును నిర్మించిందన్న రేవంత్ రెడ్డి.. పోతిరెడ్డి పాడు పొక్క పెద్దది చేసిందని గుర్తు చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ముందు జరిగిన రైతు భరోసా విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 2016లో గోదావరిలోకి 3 వేల టీఎంసీలు వెళ్తున్నాయని చెప్పింది మీరు కాదా? అని నిలదీశారు. గోదావరి,

మిగతా 2 లో

## రాజగోపాల్ రెడ్డిపై కేసుపై హైకోర్టు తీర్పు రిజర్వ్

2021లో ప్రభుత్వ కార్యక్రమాన్ని అడ్డుకున్నారంటూ
చౌటుప్పల్ పీఎస్ లో కేసు



2 లో

## రాష్ట్రంలో చురుకుగా ఇండ్ల నిర్మాణాలు

రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి
లక్షకు పైగా ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్
ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం
ఇప్పటికే 3 లక్షల ఇండ్లు మంజూరు
2.37 లక్షల లబ్ధిదారులకు మంజూరు పత్రాలిచ్చాం

2 లో





## వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్

**కలం జ్యోతి:**నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు సోదరుడు దోమల వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలట్లపల్లి ఉప్పలయ్య గుండ గాని అంబయ్య దోమల బాలమల్లు చిల్లర చంద్రమౌళి కన్నబోయిన మల్లేష్ అశోక్ సుధాకర్ యాదగిరి తదితర నాయకులు పాల్గొన్నారు



## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కలం జ్యోతి:**కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమ పథకము అని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుడుచు లింగయ్య అని అన్నారు. మంగళవారం మండల కేంద్రములో వర్ధమానుకోట, రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడిసాయంఅందించడంతో రైతులు సంబరాలు చేసినారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , ఎమ్మెల్యే మందుల సామేలు ల చిత్రపటాలకి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ సాగు యోగ్యమైన భూములన్నిటికీ తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించడంతో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రైతు భరోసా సంబరాల,పేద ప్రజల పక్షపాతి అని రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి వెంకట్ రెడ్డి, కన్నెబోయిన వెంకట బిక్ష, కొనిరెడ్డి మోహన్ రెడ్డి , ఎస్కే వలి వెంకన్న పంది శ్రీనివాస్ యాదగిరి ఎల్లయ్య అంజయ్య జనార్ధన్ అక్బర్ బాషా పరశురాములు నరేష్ శ్రీనివాస్ రమేష్ సైదులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డిపై కేసుపై హైకోర్టు తీర్పు రిజర్వ్

**కలంజ్యోతి, హైదరాబాద్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో కేసుపై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ.. ఈ ఏడాది ఫిబ్రవరి 4న హైకోర్టులో రాజగోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ మరోసారి పూర్తి వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లుగా ప్రకటించింది. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్‌మండలం లక్కారం గ్రామంలో 2021 జూలై 26న అప్పటి ప్రభుత్వం నిర్వహించిన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఘర్షణ నెలకొంది. అప్పటి మంత్రి జగదీశ్ రెడ్డి ప్రొటోకాల్ పాటించకుండా.. ఎమ్మెల్యేగా ఉన్న తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ రాజగోపాల్‌రెడ్డి మంత్రి చేతిలోంచి మైకు లాక్కున్నారు. దాంతో ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించకుండా అడ్డుపడ్డారంటూ మంత్రి ఆదేశాల మేరకు తహసీల్దార్ ఫిర్యాదు ఆధారంగా రాజగోపాల్ రెడ్డిపై చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. దాంతో రాజగోపాల్ రెడ్డి తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# 'బనకచర్ల'పై అసెంబ్లీలో చర్చిద్దాం

మొదటిపేజీ తరువాయి

కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం అన్ని రకాలుగా పోరాడుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని కేంద్రానికి ఫిర్యాదు చేశామన్నారు. ఒకవేళ కేంద్రం ప్రాజెక్టుకు అనుమతిస్తే న్యాయస్థానాల్లో పోరాడుతామని చెప్పారు. బనకచర్లపై కేంద్ర ప్రభుత్వం ముందు రాష్ట్రం తెలిపిన అభ్యంతరాల విషయంలో అసెంబ్లీలో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.



**తెలంగాణ వచ్చాకే రూ. వేల కోట్లకు అధిపతులయ్యారు**

తెలంగాణ రాష్ట్రం రాకముందు మీ ఆర్థిక పరిస్థితి ఏంటి? ఆ తర్వాత ఏంటీ అని సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ ను ప్రశ్నించారు. మొయినాబాద్ లో హరీష్ రావుకు ఫామ్ హౌస్ ఎలా వచ్చింది ? జన్వాడలో కేటీఆర్ కు,గజ్వేల్ లో కేసీఆర్ కు ఫామ్ హౌస్ లు ఎలా వచ్చాయి..? మీరు రూ. వేల కోట్ల అధిపతులు ఎలా అయ్యారు..? రాష్ట్రానికి రూ. 8 లక్షల కోట్ల అప్పు ఎలా అయింది..? అని సమాధానం చెప్పాలన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం నిజాం నవాబుల కంటే ఘణవంతులయ్యారని వ్యాఖ్యానించారు. కానీ ధనిక రాష్ట్రమైన తెలంగాణ మాత్రం దివాళా తీసిందని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలన ఎలా ఉందో బేరీజు వేసుకోవాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ సీఎం కేసీఆర్.. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో మొదలుపెట్టిన సాగునీటి ప్రాజెక్టులను ఒక్కటి కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం రూ .లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం కూలేశ్వరమై ఆ ప్రజాధనం అంతా గోదావరిలో కలిసిపోయిందన్నారు. ప్రాజెక్టు కూలిపోయినందుకు కేసీఆర్ ను కాళేశ్వరంలోనే ఉరి తీసినా తప్పు లేదని అక్కడి రైతాంగం డిమాండ్ చేస్తోందన్నారు. సీఎంగా కేసీఆర్.. ప్రాజెక్టులు నిర్మించిన కాంట్రాక్టర్లకు రూ. 2 లక్షల కోట్లు చెల్లించారన్నారు. కానీ రూ. వెయ్యి కోట్లతో పూర్తి కావాల్సిన కల్వకుర్తి ఎందుకు ఆగిపోయిందో సమాధానం చెప్పాలని కేసీఆర్ ను ప్రశ్నించారు. అలాగే రూ. 300 కోట్లతో పూర్తి కావాల్సిన బీమా, రూ. 200 కోట్లతో పూర్తి కావాల్సిన నెట్టెంపాడు ఎందుకు పూర్తి కాలేదు? రూ. 6 వేల కోట్లతో పూర్తి కావాల్సిన సీతారామ ప్రాజెక్టు మధ్యలోనే ఎందుకు ఆగిపోయింది.?అని నిలదీశారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తే 4వేల ఎకరాలు సాగయ్యేవనీ అయినా గత ప్రభుత్వం దాన్ని పూర్తి చేయలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులపై సీమాంధ్రులు నిర్లక్ష్యం వహించారని చెబుతోన్న కేసీఆర్.. పదేళ్లలో ఇంకొక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా..? అని ప్రశ్నించారు. ఈ దుర్మార్గానికి నువ్వు, నీ కుటుంబం కారణం కాదా? అని దుయ్యబట్టారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో రూ. లక్ష కోట్లు దోచుకుని..వేల ఎకరాలు ఆక్రమించుకున్న కేసీఆర్ .. బనకచర్ల విషయంలో తనపై దుర్మార్గపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను , టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితో అంటకాగాలనుకుంటే అక్కడే ఉండేవాన్ని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశీర్వాదం తీసుకునేందుకు ఇక్కడికి ఎందుకు వచ్చేవాడిని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మను నమ్మకద్రోహం చేసిన చరిత్ర నీదైతే... తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తేవాలని చంద్రబాబును కాదని కాంగ్రెస్ లో చేరి ప్రజలతో కదం కదం కలిపిన నైజం తనదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినట్లు సీఎం చెప్పారు. తెలంగాణ ఇస్తే పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని మోసం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి,సీతక్క, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , హర్కర వేణుగోపాల్ రావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో చురుకుగా ఇండ్ల నిర్మాణాలు

కలంజ్యోతి, హైదరాబాద్ : రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షల ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వాటిలో 2.37 లక్షల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసినట్లు వివరించారు. వీటిలో 1.03 లక్షల ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయనీ వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) మినహా రాష్ట్రంలోని 95 నియోజకవర్గాలకు గానూ 88 నియోజకవర్గాలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తయిందన్నారు. వర్షాకాలం సీజన్ ను దృష్టిలో పెట్టుకొని గ్రౌండింగ్ అయిన ఇండ్లను వీలైనంత త్వరగా బేస్మెంట్ పనులు పూర్తి చేసుకునేలా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ లో సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగుపడాలని మంత్రి సూచించారు. తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక్కో ఇంటి కోసం 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందని పొంగులేటి చెప్పారు. ఈ ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో లబ్దిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్దిదారులకు

## ఇల్లంతకుంట మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు




**కలం జ్యోతి ఇల్లంతకుంట:** ఆకలి తీర్చే అన్నదాతలకు..ఆర్థిక ధైర్యం_ ఇచ్చే ప్రజాపాలన...దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే 9,000 కోట్లు రైతు భరోసా డబ్బులు రైతులకు అందజేసిన ఏకైక ప్రభుత్వం మన రేవంతన్న ప్రభుత్వం గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈరోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు నిర్వహించడం జరిగింది తదుపరి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ_ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు_ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్_, ఎలగందుల ప్రసాద్, మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాశం రాజేందర్ రెడ్డి_ జిల్లా నాయకులు_ చందు ఒగ్గు రమేష్ ఎలుక రామస్వామి, మామిడి నరేష్ , మామిడి రాజు, మహిళా నాయకులు పుష్పలత ,మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు





## తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన కేసీఆర్ ప్రభుత్వం

### మహిళా సంఘ సభ్యులకు బీమా పథకం అందజేత...ఎమ్మెల్యే సత్యం

**కలం జ్యోతి , మల్యాల :** గత ప్రభుత్వంలో కేసిఆర్ లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. మల్యాలకు చెందిన స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఆగంతపు రాజకూమారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం మల్యాల రైతు వేదికలో ఎమ్మెల్యే సత్యం రూ. 10 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా పథకం ప్రవేశ పెట్టినట్లు పేర్కొన్నారు. సంఘాల ద్వారా రుణాలు పొందిన మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే అట్టి రుణాన్ని మాఫీ చేయడంతో పాటు, కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం ప్రభుత్వ పరంగా అందజేస్తూమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల అభివృద్ధికే పెద్ద పీట వేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంకా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, తహసీల్దార్ వసంత, స్త్రీ నిధి ఆర్ఎం రాంనారాయణ, ఐకేపీ APM రాజయ్య, ఎంపీఓ ప్రవీణ్, సిఐ నీలం రవి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుశనిగరపు తిరుపతి, ముత్యాల రామలింగారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి ,మ్యాక లక్ష్మణ్, కట్కం వినయ్ , నాగులపేట సంజీవ్, కొండపత్తిని అనిల్ , నక్క అనిల్, కట్కూరి ప్రశాంత్, వెంకటేష్ , బండి రవి, దూడం రామాంజనేయులు , ముదాం మల్లేశం , కిషన్ రెడ్డి , కట్కూరు సురేష్, నరసింహారెడ్డి , కంటే అరుణ్ , కొండపత్తిని అనిల్ కుమార్, తాళ్ల హరినాథ్, బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి సభ్యురాలు విజయశాంతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్



**కలం జ్యోతి నర్సాపూర్ :** శాసన మండలి సభ్యురాలు విజయశాంతి గారికి మంగళవారం నాడు జన్మదిన సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మా ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి శాసనమండలి సభ్యురాలు విజయశాంతి గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఆయన తెలిపారు ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

### 29 తారీకు జరగబోయే

## జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి ప్రసాద్



**హత్నూర్ , కలంజ్యోతి:** 29 తారీకు సాయి కృష్ణ గార్డెన్లో జరగబోయే జాబ్ మేళా ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు టేక్ మహేంద్ర అరబిందో hetro పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం ఉన్నట్లు ఆయన తెలిపారు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి హత్నూర మండల్ యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు అంతేకాకుండా ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించినందుకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డికి ఈ జాబ్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు




## అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని

### కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్** సుభాష్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు దొడ్ల నాగేశ్వర్ రెడ్డి కుమార్తె అనూష కి రూ. 1,00116/ ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , రాజు చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, గాజులరామారం డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, గఫ్ఫార్, అజయ్, ప్రశాంత్ రెడ్డి, సోము, అది రెడ్డి పాల్గొన్నారు.

కలంజ్యోతి
బుధవారం 25.06.2025





# మియాపూర్‌లో స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**కలం జ్యోతి, శేరిలింగంపల్లి:** స్కూల్ బస్సు డీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బీహెచ్ఈఎల్ ఎల్ఐజీ కాలనీ లో పారిపెల్లి పవన్ కుమార్(43), భార్య సంధ్యారాణి, ఇద్దరు కూతుర్లతో కలిసి నివాసం ఉంటున్నారు. పని నిమిత్తం పవన్ కుమార్ కొండాపూర్ నుండి మియాపూర్ కు హోండా యూనికాన్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు . ఈ క్రమంలో హఫీజ్పేట్ ఫ్లైఓవర్ వద్ద చిరాక్ స్కూల్ బస్సు నం టీ యస్ 07 యూ హెచ్ 4907 వెనుక నుండి వేగంగా వచ్చి బైక్ ను ఢీకొన్నది.దీంతో తీవ్రగాయాలైన పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదం జరిగిన వెంటనేబస్ డ్రైవర్ బస్సుతో సహా అక్కడి నుండి పారిపోయాడు .ఘటన స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.ప్రమాదానికి కారణమైన చిరాక్ స్కూల్ యాజమాన్యం తో పాటు బస్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# స్కూల్ పిల్లలకి స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే దంపతులు

**కలం జ్యోతి :** నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో, కూచుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకి స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మన ప్రియతమ నేత ఎమ్మెల్యే దంపతులు Dr.. కూచుకుళ్ల సరిత రాజేష్ రెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యకు ప్రోత్సాహం కలిగించాలనే లక్ష్యంతో భవిష్యత్తు పౌరులైన విద్యార్థులకి చేయూతనిచ్చారు.

# కొండగట్టులో భక్తుల రద్దీ



**కలం జ్యోతి, మల్యాల :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం రోజున భక్తుల రద్దీ నెలకొన్నది . సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకుంటున్నారు.ఆలయ అర్చకులు స్వామివారిని అభిషేకించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా భక్తులు తలనీలాలు సమర్పించుకొని పుష్కరణిలో స్నానం ఆచరించి స్వామి వారి దర్శనానికి క్యూలైన్ ద్వారా వెళ్లి దర్శించుకున్నారు . ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ వ్రతాలు, అభిషేకములు, కుంకుమ పూజ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు , దీంతో ఉప అలయాలైన బేతాళ స్వామి ,రామ ఆలయం భక్తులతో సందడిగా మారాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

# వైకుంఠ రథం మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్..**



**కలం జ్యోతి ప్రతినిధి, రుద్రంగి :** రుద్రంగి మండలానికి వైకుంఠ రథం మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ రుద్రంగి లోని స్మశాన వాటిక దూర ప్రాంతంలో ఉందని ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేయడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి వైకుంఠ రథాన్ని అందజేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత కూరగాయల మార్కెట్ కేంద్రమంత్రి బండి సంజయ్ నిధులతో కట్టడం జరిగిందని,కేంద్ర ప్రభుత్వ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన అదే సిసి రోడ్డు పనులకు మళ్ళీ స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమిపూ ఎమ్మెల్యే చేయడం విడ్డురంగా ఉందని అన్నారు. పేదలకు ఇచ్చే సన్నబియ్యం మోదీ మూడు నెలలకు కలిపి ఒకేసారి ఇచ్చారని, రుద్రంగి లో నిర్మించే సిసిరోడ్లు, డ్రైనేజ్ లు, ఇందిరమ్మ 9ఇండ్లు, కేంద్ర ప్రభుత్వ నిధులేనని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని ఆరోపించారు. నిరుపేదలకు ఇవ్వాల్సిన పథకాన్ని ఆర్థికంగా ఉన్నవారికి ఇస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే తన ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి చేయడం లేదని కేంద్ర ప్రభుత్వ నిధులతో చేస్తున్నాడని ప్రజలు గ్రహించాలని మోసపూరిత కాంగ్రెస్ మాటలతో ఆరు గ్యారంటీలను మోసం చేశారని అన్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కర్ణవత్తుల వేణుగోపాల్, బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్, బోయిని రాజు, గడ్డం రవీందర్, పెద్ది శ్రావణ్, గడ్డం గణేష్ , గండి శ్రీను, పడాల గజనందు, పడాల నరేష్, బొబ్బిలి గణేష్, అక్కెన పెల్లీ నర్సింగరావు, బోండ్ల వినయ్, మేకల సురేష్, లింగంపల్లి నవీన్, లింగంపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి : హౌసింగ్ ఏఈ

**కలం జ్యోతి, చెన్నారావుపేట :** లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని 400 600 చదరపు అడుగులు మాత్రమే కట్టాలని ప్రభుత్వ నిబంధనలను పాటించాలని హౌసింగ్ ఏఈ అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ.లబ్ధిదారులు బెడ్ లెవెల్ త్వరగా పూర్తి చేస్తే వారి ఖాతాలో ఒక లక్ష రూపాయలు జమ అవుతాయని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి, మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ, మెంతుల రమేష్, కొల విజయ్, కందిక సునీల్, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ముల్కనూర్‌లో శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

**కలం జ్యోతి, భీమదేవరపల్లి :** హన్మకొండ జిల్లా ముల్కనూర్ గ్రామంలో నూతనంగా శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ (పాత జయంతి కుమార్ హాస్పిటల్ ప్రాంగణంలో) మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, టెంకాయ సమర్పించి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ ఆసుపత్రి ప్రారంభం కమ్మరిపేట మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య ఆహ్వానంపై జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రవీణ్ రెడ్డి "ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండానే అన్ని సౌకర్యాలతో కూడిన వైద్యం అందుకోవాలన్నదే లక్ష్యం. అందుకు అనుగుణంగా ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయం" అని పేర్కొన్నారు. ఆసుపత్రిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, అలాగే వేలేరు, భీమదేవరపల్లి మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కలంజ్యోతి 5
బుధవారం 25.06.2025 General News

# యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతి నెలకొల్పాలి

## వామపక్షాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన




**కలం జ్యోతి న్యూస్, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా:** పశ్చిమాసియాపై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలను ప్రోత్సహిస్తున్నాడని వామపక్ష పార్టీల జిల్లా నేతలు ఆరోపించారు.అఖిలభారత వామపక్ష పార్టీల దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి సిపిఎం కార్యాలయం మీదుగా బస్టాండు సెంటరు వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు.ధర్నానుద్దేశించి సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ,మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి అమెరికా ప్రోత్సహించడమే కాకుండా ఆ దేశంపై స్వయంగా బాంబుదాడులకు పూనుకుందని ఇది అంతర్జాతీయ చట్టాలను భేఖాతరు చేస్తూ ఇతర దేశాల సార్వభౌమాధికారాన్నిదెబ్బతీసేవిధంగా అమెరికా పోకడలు ఉన్నాయన్నారు. తక్షణమే యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని, ప్రపంచదేశాలపై అమెరికా కర్రపెత్తనాన్ని కండించాలని నాయకులు పిలుపునిచ్చారు. అమెరికా తీరుపై ప్రధాని మోడీ నోరుమెదపకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, అమెరికాతో చేయికలిపి యుద్ధాలను మోడీ ప్రోత్సహిస్తున్నాడా అని ప్రశ్నించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య,భూక్యా శ్రీనివాస్,జక్కుల రాములు, నేరెళ్ల రమేష్,బోయిన విజయకుమార్,సత్యనారాయణా చారి,ధర్మరాజు,గుత్తుల శ్రీనివాస్, మూడ్ గణేష్, షాహీన్,షమీమ్, శాంతి, సిపిఎం జిల్లా నాయకులు లిక్కి బాలరాజు,లక్ష్మి,సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ జాటోతు కృష్ణ, ఉమర్,గౌని నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి





## సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు ధారావత్ కృష్ణ నాయక్

**కలం జ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు ధారావత్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ ఈనెల 26న తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ధారావత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి.ఎస్టి పెండింగ్ సబ్సిడీ నిధులను తక్షణమే విడుదల చేయాలి ప్రైవేటు రంగాలలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని మరియు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలని నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ లను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో నూతనంగా జాతీయ రాష్ట్ర కమిటీలను ప్రకటించడం జరుగుతుందని అన్నారు.సేవాలాల్ సేన జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాలోత్ శివా నాయక్ సేవలాల్ సేన మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రుక్మిణి బాయి,బట్టు హుస్సేన్ నాయక్,లచ్చు నాయక్, సీతారాం నాయక్, ఫుల్ సింగ్ నాయక్,దేవాసింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి కలసిన నాగారం పూర్వ విద్యార్థులు



**కలం జ్యోతి:**మాజీ మంత్రివర్యులు తాజా సూర్యాపేట సభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి విదేశీ పర్యటము ముగించుకుని సూర్యాపేటకు రావడం తో మంగళవారం నాగారం గ్రామం నుండి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల పరిస్థితులను వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మౌలికసదుపాయాలు (మరుగుదొడ్లు, పెయింటింగ్ ఫెన్సింగ్) ఇతర పనులు చేపట్టాలని పూర్వ విద్యార్థుల విన్నవించగా మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి గారు స్పందించి, ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారు అని,దానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తూ మూడు రోజుల్లో నాగారం వచ్చి స్వయంగా అక్కడున్న పరిస్థితులను చూసి దానికి సంబంధించిన సొంత నిధులను కేటాయించి నేను పూర్వ విద్యార్థిగా నా యొక్క బాధ్యతగా నెరవేర్చుతానని అని అన్నారు.పార్టీలకు అతీతంగా, ప్రభుత్వ పాఠశాలను అందరం పరిరక్షించుకోవాలని కూడా సూచించారు.ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు చిప్పలపల్లి నాగార్జున కన్నెబోయిన శివకుమార్ కత్తుల వెంకన్న చిప్పలపల్లి చిరంజీవి తదితరులు ఉన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వేలంపాట



**కలం జ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబంధించి నిరూపయోగంగా ఉన్న వస్తువులను ఈనెల 26వ తేదీన ఉదయం10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ వేలంపాటలో కంప్యూటర్ మానిటర్లు,సిపియులు, కీబోర్డులు,మౌస్లు,యుపిఎస్ లు,ట్యాబ్ లు, యాపిల్ ఐ ప్యాడ్లు,ఇన్వర్టర్,ఇన్వర్టర్ బ్యాటరీలు,డ్రాగన్ లైట్లు, టార్చ్ లైట్లు,క్లోత్ టెంట్లు, టేబుళ్లు,కుర్చీలు, బీరువాలతో పాటు ఇతర ఫర్నీచర్ సామాగ్రిని ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి వేలంపాట నందు ఆసక్తి గల వ్యక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఎఐ అడ్మిన్ షేక్ లాల్ బాబుని(8712682143) సంప్రదించాలని పేర్కొన్నారు.



# వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న.. రైతులు

**కలం జ్యోతి , మల్యాల :** మండలం మల్యాల, మానాల మరియు తాటిపల్లి రైతువేదిక నందు రైతు నేస్తం కార్యక్రమం క్రింద గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారిచే రైతు భరోసా విజయోత్సవ సంబరాలు కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా రైతులు వీక్షించడం జరిగింది. మల్యాల రైతు వేదికలో పాక్స్ చైర్మన్ మల్యాల రామలింగారెడ్డి , వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఎంపీవో ప్రవీణ్ , apm రాజయ్య, ఏఈఓ కారుణ్య కుమార్, తాటిపల్లి రైతువేదిక నందు ఎంపిడిఓ స్వాతి, ఏఈఓ లు K శ్రీనివాస్, శ్రీనివాస్, మానాల రైతు వేదిక నందు పాక్స్ తక్కల్లపల్లి చైర్మన్ చంద్ర శేఖర్, ఏవో చంద్ర దీపక్, డైరెక్టర్ అశోక్, ఏఈఓ మంజుల, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మరెడ్డి, జలంధర్, రైతులు పాల్గొన్నారు.

Cinema కలంజ్యోతి
బుధవారం 25.06.2025

# రష్మిక నెంబర్-1 ర్యాంక్ అందుకున్నట్లే!



కొంత కాలంగా టాలీవుడ్ లో నెంబర్ వన్ ర్యాంక్ ఖాళీగా ఉన్న సంగతి తెలిసిందే. స్వీటీ అనుష్క సినిమా లు తగ్గించడంతో? ఆమె రేసులో లేకుండా పోయింది. అప్పటి నుంచి ఆ స్థానం ఖాళీగానే ఉంది. చాలా మంది భామలు వస్తున్నారు గానీ ఎవరూ ఆస్థానాన్ని భర్తీ చేయడం లేదు. సరైన సక్సస్ లేకపోవడం ... ఫామ్..ఫేమ్ కోల్పోవడంతో ఎవరికీ సాధ్యపడలేదు. మరి ఇప్పుడు ఆ స్థానానికి నేషనల్ క్రష్ రష్మికా మందన్నా అన్ని రకాల అర్హతలు సంపాదించిందా? అంటే అవుననే అనాలి. నటిగా ఆమె కెరీర్ గ్రాఫ్ ఎలా ఉంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ లో సక్సస్ ఫుల్ గా కొనసా గుతూనే బాలీవుడ్ కి వెళ్లింది. అక్కడా తిరుగులేని నాయికగా ఎదుగుతోంది. `యానిమల్`, `పుష్ప`, `ఛావా` లాంటి విజయాలు ఆమె స్థాయిని బాలీవుడ్ లో రెట్టింపు చేసాయి. స్టార్ హీరోలే ఆమె తో కలిసి నటించ డానికి ఆసక్తి చూపిస్తున్నారు. పారితోషికం పరంగానూ అమ్మడు హైలోనే ఉంది. తన డిమాండ్ ను ఎవరూ కాదనలే కపోతున్నారు. డిమాండ్కు తగ్గ పనితనం రష్మికలో ఉంది కాబట్టే సాధ్యమవుతుంది. టాలీవుడ్ లోనూ ఇది కాదనలేని నిజం. ఇక రష్మిక నటనకు, చలాకీ తనానికి ఫ్యాన్స్ అవ్వడంలో సీనియర్ హీరోలు కూడా ఎక్కడా తగ్గడం లేదు. నటసింహ బాలయ్య నుంచి తొలి ప్రశంసం అందుకుంది. అటుపై కింగ్ నాగార్జున నాగ్ క్రష్ గా పేర్కొన్నారు. `కుబేర` సినిమాలో తానే పెద్ద స్టార్ అని నాగ్ అన్నారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మిక విషయంలో ఎక్కడా తగ్గలేదు. రష్మిక నేషనల్ క్రష్ కాదని ఇంటర్నేషనల్ క్రష్ అని కితాబిచ్చారు. రష్మికను తొలి సినిమా నుంచి చూస్తు న్నాను తాను నటిస్తున్న పాత్రలను చాలా క్లోజ్ గా అబ్జర్వ్ చేస్తున్నట్లు తెలిపారు. సౌందర్యతో ఆమె నటన ను పోల్చారు. కళ్లతో నటించగల గొప్ప నటిగా కీర్తించారు. చిరంజీవే అంత పెద్ద మాట అన్నారంటే? టాలీవుడ్ లో రష్మిక స్థానం గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది.